# నాటకం ★

రచన :
బి. వి. పట్నాయక్.

వినోద్ ఆఫీసు నుండి ఇంటికి వచ్చే సరికి సరిగ్గా ఆరైంది. అంతవరకు సినిమాకు వెయిట్ చేస్తున్న సతీమణి లక్ష్మి, వినోద్ వైపు చూసి ఒక నవ్వు నవ్వింది. ఆ నవ్వు లక్ష్మి సినిమా సింబలు. ఆ నవ్వు చూసిన వినోద్ సినిమాకు రావడం కుదరదని తల అడ్డంగా తిప్పాడు. అంతవరకు పుస్తకం చదువుతున్న లక్ష్మి గావాస్కర్ క్రికెట్ కొట్టేటట్టు నేలకు కొట్టింది పుస్తకాన్ని. ఆమె అలక చూసి 'ఈ రోజు నేను వంట చేయడం ఖాయం' అనుకొన్నాడు వినోద్.

'ఎప్పుడు సినిమాకి బయలుదేరినా వంటచేసే బయలుదేరుతుంది నా సతీమణి' అంటూ వంటింట వైపుచూసాడు. అన్నీ వండినట్టేవుంది అని వాసన పీల్చుకొని మనసులో విశ్రాంతికి చోటు ఇచ్చాడు వినోద్. అలక తీర్చడానికి ఎన్ని కబుర్లు చెప్పినా ఆమెకోపం ఇప్పుడు వస్తువుల ధరలు మండేలా మండుతుంది. అలక మానే పరిస్థితిలో లేనట్టుగా వుంది లక్ష్మి. మరి ఈరోజు సినిమాకి తీసుకెళ్ళకపోతే మరి మూడు రోజులు నాచేత వంటఖాయం అనుకొన్నాడు వినోద్.

'లక్ష్మి నీ కోరిక నెరవేరింది ఈ రోజు సెకండ్ షోకి వెళ్దాంలే' అన్నాడు నవ్వుతూ వినోద్. ఆ మాటలు విన్న లక్ష్మి గ్లాసుడు నీళ్ళలో గ్లూకోజ్ కలిపి వినోద్‌కిస్తూ ఈరోజు మీరు చాల అలసిపోయినట్టున్నారు అంటూ విసనకర్ర పట్టుకొని విసరడం మొదలు పెట్టింది. 'ఈ డైలాగ్స్ పాతవే మరి నన్ను ఈడైలాగ్స్‌తో విసిగించకు' అంటూ నవ్వాడు వినోద్. ఆ మాటలు విన్న లక్ష్మి ఒక నవ్వు నవ్వింది. గ్లూకోజ్ నీళ్ళు త్రాగిన వినోద్ అలా బజారుకెళ్ళి వస్తానంటూ టైమ్ చూసుకున్నాడు సరిగ్గా ఏడు పది అయింది.

'ఏమండీ ఓసారి ఆగండి' అంటూ కేక వేసింది లక్ష్మి. ఆ మాటలకు వినోద్ ఆగాడు. 'నే చెప్పడం మర్చిపోయా, మన ప్రక్కింటి రాధమ్మలేదు! ఆవిడ బజారుకెళ్ళి చెఱుకు రసాల మామిడిపళ్ళు తెచ్చింది. అవి నాకు ఇష్టం మీరుకూడా ... తెస్తారుగా' అంది లక్ష్మి. సరే అన్నాడు వినోద్. ఇంటినుండి బస్‌స్టాండు కొచ్చాడు వినోద్. 'అరే! బేగ్ తేవడం మర్చిపోయా ఇప్పుడు మామిడి పళ్ళుకొని తీసుకెళ్ళడం ఎట్లా' అని ఆలోచిస్తున్నాడు. బస్‌స్టాండుకు ఎదురుగా వున్న కిరాణి షాపుకి వెళ్ళాడు.

ఆ కిరాణా షాపు చాలమంది మనుషులతో నిండివుంది. 'సార్ ఓ కవరు ఇయ్యండి' అని కొట్టు యజమానికి నెమ్మదిగా అడిగాడు వినోద్. 'కవరు లేదు గివరులేదు ఇప్పటికే మేం చాలా బిజీలోవున్నాం' అన్నాడు కొట్టు యజమాని. ఆ మాటలు విన్న వినోద్ తల దించుకొని క్రిందకు దిగాడు. కాని తనకేదో ఆలోచన వచ్చినట్టుంది మళ్ళీ పైకెక్కాడు. ''సార్ నాకు కొన్ని సామాన్లుకావాలి. ఇప్పుడు మీరు ఇవ్వగలరా?' అని అడిగాడు వినోద్. 'సరే ఈ కాగితం పై రాసి ఇవ్వండి' అన్నాడు కొట్టు యజమాని.

కాగితం అందుకొని ఏవో నాలుగు పదాలు రాసాడు వినోద్. ఆ కాగితాన్ని కొట్టు యజ




మా స్టూడియో ప్రతినిధి ఎ. ఆర్. రామప్రసాద్, బి.కాం

♦♦♦

## “ ఏకలవ్య ”

ఏకలవ్యుడు ప్రతి రోజూ ప్రాతః కాలాన తన ఆరాధ్య దైవమైన పరమశివునికి పూజా పునస్కారాలు గావించి శివలింగం ముందు తాండవ నృత్యం చేసేవాడు. ఆ ఉషః కాల సమయాన ప్రకృతి సౌందర్యానికి ఆటపట్టయిన ఒక పర్వత శిఖరం మీద సప్తస్వరాల సమ్మేళనంతో లయబద్ధంగా, మహోద్వేగంతో సాగుతున్న ఏకలవ్యుని నృత్యం జడ పదార్థాలను సైతం చైతన్యవంతం చేస్తూ వుంది. పరమేశ్వరుడు ఆతనిలో ఐక్యమై తాండవం చేస్తున్నాడా అనిపించేలా సాగిన ఆ నృత్యానికి పర్వ లోకాలతోపాటు హిమనగం కూడా మేల్కొంది. ఏకలవ్యుని నృత్యానికి పార్వతీ పరమేశ్వరులు పరవశు అయ్యారు. తన వరప్రసాది కఠోర దీక్షతో సాధించిన అత్యున్నతిని అభినందించ కుండా వుండలేకపోయాడు పరమేశ్వరుడు.

శివుడు పొంగిపోయాడు భళా ఏకలవ్యా! నీ దిన చర్యలో తొలిచర్యగా సాగే ప్రభాత నృత్యం ఈనాటికి పరిపూర్ణతను సంతరించు కున్నది. నిర్విరామసాధనతో నీవు సాధించిన ఈ విజయం నీ దీక్షకు విస్తులాలంకారం అన్నాడు.

భక్తుని పొగుడుతున్న భగవంతుడిని చూసి పార్వతి ‘స్వామీ ఎంత మీ వరప్రసాదైనా మరీ అంతగా పొగడడం మంచిది కాదు’ అంది.

‘ఇది పొగడ్త కాదు, దేవి అభినందన’ అన్నాడు ఈశ్వరుడు. తమ వరప్రసాదిని ఆశీర్వదించాడు.

ఈ సన్నివేశం కాముడివారి ‘ఏకలవ్య’ లోనిది ఈ చిత్రంలో అర్జునునిగా శరత్ బాబు, భీష్మునిగా జె. వి. సోమయాజులు, శ్రీకృష్ణగా మురళీమోహన్, ద్రుపద, ధర్మరాజు, నకుల, సహదేవులుగా గిరిబాబు, విజయ్, లక్ష్మీకాంతలు దుర్యోధన, కర్ణ, కృపాచార్యులుగా ప్రసాద్ బాబు, రవికాంత్, సి. హెచ్. కృష్ణమూర్తి, ఇంకా మాడా, నూతనప్రసాద్, సుజాత, జయప్రద, కృష్ణవేణి, కవిత ప్రభృతులు నటించారు.

మాటలు: కొండవీటి వెంకటకవి, అప్పలాచార్య, పాటలు: మల్లెమాల, సంగీతం: కె. వి. మహాదేవన్, కళ: భాస్కరరాజు, ఛాయ: ఎస్. ఎస్. లాల్, నృత్యం: శ్రీను, కూర్పు: మార్తాండ, స్టిల్స్: శ్యామలరావు, సహాదర్శకుడు: గణేష్, జయంపు కృష్ణ, కో-డైరక్టరు: శ్రీనివాసరెడ్డి, దర్శకుడు: విజయారెడ్డి, నిర్మాత: ఎం. ఎస్. రెడ్డి,

♦ ♦ ♦

## “ అమృతా ఫిలింస్ ”

అమృతా ఫిలింస్ ‘ప్రొడక్షన్ నెం. 8’ షూటింగ్ శరవేగంగా జరిగి చిత్రం పూర్తవుతుంది.

ముఖ్య పాత్రలలో కృష్ణంరాజు, రాజలక్ష్మి, నిర్మల,

---

మానికిచ్చి ‘సార్ ఓ అరగంటకల్లా వస్తా అప్పటికి ఈ సామాన్లు కట్టి వుంచండి. రేట్లు కూడ ఆ కాగితం పై వెయ్యండి’ అన్నాడు వినోద్. ఆ కాగితాన్ని తీసుకొన్న కొట్టు యజమాని కొన్ని కాగితాల క్రింద పెట్టాడు. ఏదండీ ఓ కవరు ఇలా ఇవ్వండి అన్నాడు వినోద్. వినోద్‌కి కవరు ఇచ్చాడు కొట్టు యజమాని. వినోద్ మామిడి పళ్ళుకొని ఆ కాగితం కవరులో వేసి హాయిగా ఇంటికి దారితీసాడు.

ఆ కొట్టు యజమాని తన దగ్గరున్న కాగితం ముక్కల్లో వున్న సామాన్లు అన్ని కట్టాడు. చివరకు వినోద్ ఇచ్చిన కాగితం చూసాడు కొట్టు యజమాని. ఆ కాగితంలో ఓ పావు కేజి దోమలు, పావు కేజి చీమలు, కేజీ ఈగలు, కేజి రాళ్ళు. ఆ నాలుగు పదాలు చూసిన కొట్టు యజమానికి కళ్ళు గిర్రున తిరిగాయి. ఆ వచ్చిన మనిషి కవరు గురించి ఇంత నాటక మాడేడు అని నిట్టూర్చాడు కొట్టు యజమాని.